imma™

# Vaartha

## HYSEA workshop guides entrepreneurs.

**Date: 29-03-2008 | Edition: Hyderabad | Page: 8 | Source: Bureau | Clip size (cm): W: 8 H: 10**

**Clip: 1 of 1**

## హైసియా ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల వర్క్‌షాపు

హైదరాబాద్, మార్చి 28

హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా శుక్రవారం వివిధ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు సంబంధించి వర్క్‌షాపు నిర్వహించారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, కన్సల్టెన్సీలకు సంబంధించి హైదరాబాద్ కంపెనీలు ప్రపంచ స్థాయిలో తమదైన గుర్తింపు తెచ్చుకుంటున్న నేటి తరుణంలో హైసియా ఏర్పాటు చేసిన వర్క్‌షాపు ప్రాధాన్యత ఏర్పడింది. బార్‌క్యాంప్-హైదరాబాద్, టిఐఇ ఈ వర్క్‌షాపు నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించాయి. ఈ సందర్భంగా వర్క్‌షాపు సమావేశంలో హైసియా అధ్యక్షుడు అనిల్ జంపాల మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ కంపెనీలు గతంలో ప్రవేశపెట్టిన ఉత్పత్తులు, ఎంటర్‌ప్రెన్యూర్ సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, నిధుల సమీకరణ, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ రంగంలో మారుతున్న పరిణామాలు మొదలైన విషయాలను విస్తృతంగా చర్చించనున్నట్లు చెప్పారు. వర్క్‌షాపులో ఈ రంగంలోని పారిశ్రామికవేత్తలు, వెంచర్ క్యాపిటలిస్టులు, వివిధ సంస్థల ముఖ్య కార్యనిర్వహణాధికారులు, అధ్యాపకులు కొత్త సంస్థలను స్థాపించేవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రముఖంగా వివరించారు. జె.పుల్లూరు (ప్రమతి), సుహీమ్ షేక్ (3ఐ ఇన్ఫోటెక్), సి.కె.శాస్త్రి (ఇంటెన్స్ టెక్నాలజీస్), అసహర్ ఫరాన్ (సీరియల్ టెక్ ఎంటర్‌ప్రెన్యూర్), మహేష్ మూర్తి (పిన్స్‌స్టోర్మ్ అండ్ లేటర్ సీడ్‌ఫండ్), సందీప్ భండార్కర్ (ఫైనింగ్) వివిధ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు, అభివృద్ధి, మార్కెటింగ్‌పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, అధ్యాపకులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.